# 80ఏండ్లు బతుకుతా..

# 70ఏండ్లు రాజకీయాల్లో

# ఉంటా



## మాజీ మంత్రి పువ్వాడ సంచలన వ్యాఖ్యలు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

80 ఏండ్లు బతుకుతా..70ఏండ్లు రాజకీయాల్లో ఉంటా..కేసీఆర్ మాత్రమే కాదు..కేటీఆర్ సీఎం కావడం కండ్లారా చూస్తా..నాపై పోరాటం చేసే చేతకాని వాళ్లు చేసే విమర్శలు పసలేనివి..నా ఆరోగ్యం గురించి ఏవేవో చెప్పుకున్నారు..నాకు రెండు మెడికల్ కాలేజీలున్నాయి..ఎలాంటి సమస్య వచ్చినా కాలిబూటుతో తన్ని బయటకొస్తా.. అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఫైర్ అయ్యారు. గురువారం రఘునాథపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశం పువ్వాడ అజయ్‌కుమార్ నివాసంలో బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు. ముఖ్యంగా గత ఎన్నికల్లో తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసం వస్తే కర్రు కాల్చి వాతపెట్టాలని అన్నారు. ప్రతీ ఆడబిడ్డకు నెలకు రూ.2500లు ఇస్తాననీ, కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తాననీ, చదువుకున్న ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని చెప్పి మాయ చేశారని అన్నారు. కనీసం బొమ్మ స్కూటీ కూడా ఇవ్వలేదన్నారు. దళితబంధు పథకంలో కేసీఆర్ రూ.10లక్షలు ఇస్తే కాంగ్రెస్ వాళ్లు రూ.12లక్షలు ఇస్తామని దళితులను మాయ చేశారని అన్నారు. రైతుబందుకు రాం రాం, రైతు బీమాకు బీంబీం పెట్టారని ఎద్దేవా చేశారు. నిరుద్యోగ బృతి రూ.3500లు ఎక్కడెళ్లాయని అన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... ఖమ్మం నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం మమత క్యాంపస్ నందు అజయ్ కుమార్ ఇంటి వద్ద జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు. రేవంత్ ప్రభుత్వం రైతులకు యూరియా ఇవ్వలేక రైతులకు పనిలేక లైన్లో నిలబడుతున్నారని, ఆడవాళ్లు సైతం చెప్పులు లైన్లో పెట్టి యూరియా కోసం ఎదురుచూపులు చూస్తుంటే వారిని అవహేళన చేస్తున్నారు. ఈ రేవంత్ రెడ్డి ఇచ్చిన అబద్దపు హామీలు ఏమి నెరవేర్చలేక కేసీఆర్ గారిని తిట్టడం లేదంటే కాళేశ్వరం మీద కమీషన్ వేసి ప్రజలను పక్కదారి పట్టిస్తూ కాళేశ్వరం కూలిపోయింది అని చెప్పి మళ్ళీ హైదరాబాద్ కు కాళేశ్వరం నీళ్లు తీసుకొస్తానని శంకుస్థాపనలు చేస్తున్నాడు. రైతులకు ఇచ్చిన హామీలు రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బందు,నిరుద్యోగ భృతి, 4వేల పెంక్షన్,ఆడపిల్లలకు స్కూటీలు, కల్యాణ లక్ష్మితులం బంగారం ఇవ్వకుండా ప్రజలను మభ్యపెడుతున్నాడు. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజలకు రైతులకు వివరించి స్థానిక సంస్థల న్నికల్లో ఈ ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని అన్నారు. మనిషి అన్న తర్వాత ప్రతి ఒక్కరికి ఏదొక సమస్య వస్తుంటుంది దానికి కొంతమంది నన్ను ఎదుర్కొలేక ఖమ్మంలో పోటీచేయ్యడు ఇక రాడు అని తప్పుడు ప్రచారాలతో శునకానందం పొందుతున్నారు.





రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ని సీఎంగా చేసే వరకు మరలా కేటీఆర్‌ని సీఎంగా చూసే వరకు నాకేమి కాదు నేను ఇక్కడే ఉంటా మీకు అండగా ఉంటా అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ చైర్మన్ అర్జెసీ కృష్ణ, టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి, మాజీ జిల్లా గ్రంధాలయం చైర్మన్ కమర్, ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డీప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్,మండల అధ్యక్షులు వీరు నాయక్, మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి, నాయకులు మెంతుల శ్రీశైలం, అమరగాని వెంకన్న, హరిప్రసాద్, లక్ష్మణ్ నాయక్ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.